


ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

ఎడిటర్: నాగేంద్ర సంపుటి : 01 | సంచిక : 241 | హైదరాబాద్ 6-12-2024 పేజీలు : 4 | వెల రూ.6/-

## సీఎంగా ఫడణవీస్ ప్రమాణం
## మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా మూడోసారి

**డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ శిందే అజిత్ పవార్ ప్రమాణం**

ముంబై, డిసెంబరు 5: ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వివిధ రంగాల ప్రముఖులు, వేలాదిమంది జనం మధ్య మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడణవీస్ ప్రమాణం చేశారు. గురువారం ముంబైలోని ఆజాద్ మైదాన్‌లో ప్రమాణ స్వీకార కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. వివరాలు 2లో



## రాజధానికి మంత్రాలయ పీఠాధిపతి రూ.50లక్షల విరాళం

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం కోసం మంత్రాలయ పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు రూ.50 లక్షల విరాళం అందించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని ఉండవల్లిలోని ఆయన నివాసంలో కలిసిన పీఠాధిపతి, మఠం సభ్యులు ఆయనను ఆశీర్వదించారు.

ఈ సందర్భంగా మంత్రాలయం తరపున రాజధాని నిర్మాణానికి తమ వంతుగా రూ. 50 లక్షలు విరాళంగా అందజేశారు. అనంతరం మంత్రి లోకేశ్‌ను కలిసి ఆశీర్వదించారు. అమరావతి నిర్మాణానికి విరాళం అందించిన సుబుదేంద్ర తీర్థులు, మఠం సభ్యులకు చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. 2లో




## పీడీఎస్ బియ్యం అక్రమార్కులపై పీడీ యాక్ట్..
## -మంత్రి నాదెండ్ల

విశాఖపట్నం : పీడీఎస్ బియ్యం అక్రమార్కులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని సంబంధిత అధికారులకు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. ఉత్తరాంధ్ర జిల్లాల జాయింట్ కలెక్టర్లు, వ్యవసాయ, పౌర సరఫరాల శాఖల అధికారులతో మంత్రి ఈరోజు సమీక్ష సమావేశం నిర్వహించారు. వివరాలు 2లో



### ఎఐ రంగంలో అధునాతన ఆవిష్కరణలు
## గూగుల్ తో ఒప్పందం చేసుకున్న ప్రభుత్వం

అమరావతి : ఎఐ రంగంలో అధునాతన ఆవిష్కరణల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ సంస్థ మధ్య కీలక ఒప్పందం జరిగింది. రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్టిజి శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో గూగుల్ మ్యాప్స్ ఇండియా జనరల్ మేనేజర్ లలితా రమణి, ఎపి రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ కార్యదర్శి సురేష్ కుమార్ మధ్య అమరావతిలోని సచివాలయంలో నేడు అవగాహన ఒప్పందం కుదిరింది. ఒప్పందపత్రాలపై ఇరువర్గాల ప్రతినిధులు సంతకాలు చేశారు. వివరాలు 2లో




## జగన్ పై చర్యలు తీసుకోండి
### -ఎసిబికి షర్మిల ఫిర్యాదు

విజయవాడ ప్రముఖ పారిశ్రామికవేత్త అదాని నుంచి లంచం తీసుకున్నారనే ఆరోపణల నేపథ్యంలో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల నేరుగా ఎసిబిని ఆశ్రయించారు.. విజయవాడలోని ఎసిబి కార్యాలయానికి వెళ్లిన ఆమె జగన్ పై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు అదానీ కంపెనీ నుంచి రూ.1750 కోట్ల లంచం తీసుకున్న జగన్‌పై విచారణ చేయాలని నేడు అధికారులకు వినతిపత్రం అందజేశారు . వివరాలు 2లో


### విజయసాయి రెడ్డిపై
## లుక్ అవుట్ సర్క్యులర్ జారీ

అమరావతి : వైసీపీ కీలక నేత, రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి మీద లుక్ అవుట్ సర్క్యులర్ (ఎల్వోసీ) జారీ అయింది. కాకినాడ సీపోర్ట్స్ లిమిటెడ్ (కేఎస్పీఎల్), కాకినాడ సెజ్ (కేఎజెడ్) లిమిటెడ్ రూ.3,600 కోట్ల విలువైన వాటాలను కర్నాటి వెంకటేశ్వరరావు నుంచి బలవంతంగా లాగేసుకున్నారనే ఫిర్యాదుతో విజయసాయి రెడ్డి, వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డి, అరబిందో ఫార్మా లిమిటెడ్ కు చెందిన శరత్ చంద్ర రెడ్డిలపై ఏపీ సీఐడీ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే.



### పిఎస్ఎల్వీ సి-59 రాకెట్ ప్రయోగం
## సక్సెస్ నింగిలో ప్రోబా 3 ఉపగ్రహం

శ్రీహరికోట : భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో నేడు ప్రయోగించిన పిఎస్ఎల్వీ సి-59 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది.. వివరాలు 2లో




## జగన్ పై చర్యలు తీసుకోండి :ఎసిబికి షర్మిల ఫిర్యాదు

విజయవాడ ప్రముఖ పారిశ్రామికవేత్త అదాని నుంచి లంచం తీసుకున్నారనే ఆరోపణల నేపథ్యంలో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల నేరుగా ఎసిబిని ఆశ్రయించారు.. విజయవాడలోని ఎసిబి కార్యాలయానికి వెళ్లిన ఆమె జగన్ పై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు అదానీ కంపెనీ నుంచి రూ.1750 కోట్ల లంచం తీసుకున్న జగన్‌పై విచారణ చేయాలని నేడు అధికారులకు వినతిపత్రం అందజేశారు . అమెరికా దర్యాప్తు సంస్థలే జగన్ స్కామ్ గురించి బయటపెడితే.. చంద్రబాబు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు షర్మిల. టీడీపీ బోను నుంచి ఏసీబీని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు . అదానీతో జరిగిన విద్యుత్ ఒప్పందాల్లో రూ. 1750 కోట్ల మేర ముడుపులు అందుకున్నట్టు అమెరికా దర్యాప్తు సంస్థ చెప్తోందని తెలిపారు. అయితే జగన్ తన పేరు ఎక్కడైనా ఉందా తెలివిగా మాట్లాడుతున్నారు. 2021లో అప్పటి సీఎం అంటే జగన్ కాక మరెవరు..? అంటూ ఎదురు ప్రశ్నించారు..

టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అదానీ డీల్ పెద్ద కుంభకోణం అని ఆందోళన చేసిందని గుర్తు చేశారు.. పెద్ద ఎత్తున ముడుపులు అందాయని నేటి అర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆరోపణలు చేశారన్నారు. దీనిపై ఆయన . కోర్టుకు సైతం వెళ్లారని, . మరి ఇప్పుడు మీరు అధికారంలో ఉండి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు ? ఎందుకు మౌనంగా ఉన్నారు ? అంటూ ప్రశ్నలు కురిపించారు షర్మిల ..

అదానీకి చంద్రబాబు భయపడుతున్నారా..? అంటూ అనుమానాలు వ్యక్తం చేశారు. ఆ ఒప్పందం రద్దులో ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారు..? అంటూ చంద్రబాబు ను ప్రశ్నించారు. గతంలో చంద్రబాబు ఒప్పందాలను జగన్ చాలా తేలిగ్గా రద్దు చేశారని,. జగన్ ఒప్పందాలను చంద్రబాబు ఎందుకు రద్దు చేయడం లేదన్నారు.

# విజయసాయి రెడ్డిపై లుక్ అవుట్ సర్క్యులర్ జారీ



అమరావతి : వైసీపీ కీలక నేత, రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి మీద లుక్ అవుట్ సర్క్యులర్ (ఎల్వోసీ) జారీ అయింది. కాకినాడ సీపోర్ట్స్ లిమిటెడ్ (కేఎస్పీఎల్), కాకినాడ సెజ్ (కేఎజెడ్) లిమిటెడ్ రూ.3,600 కోట్ల విలువైన వాటాలను కర్నాటి వెంకటేశ్వరరావు నుంచి బలవంతంగా లాగేసుకున్నారనే ఫిర్యాదుతో విజయసాయి రెడ్డి, వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డి, అరబిందో ఫార్మా లిమిటెడ్ కు చెందిన శరత్ చంద్ర రెడ్డిలపై ఏపీ సీఐడీ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే.

ఈ క్రమంలోనే విజయసాయిరెడ్డి, విక్రాంత్ రెడ్డి, శరత్ చంద్ర రెడ్డిలపై ఏపీ సీఐడీ ఎల్వోసీ జారీ చేసింది. వీరు విదేశాలకు పారిపోకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యగా ఎల్వోసీ జారీ చేసినట్టుగా సీఐడీ వర్గాలు పేర్కొన్నాయి.

ఇక కాకినాడు పోర్టు గతంలో యజమానిగా ఉన్న కర్నాటి వెంకటేశ్వరరావు సోమవారం దాఖలు చేసిన ఫిర్యాదులో.. కేఎస్పీఎల్లో 41.12 శాతం, కేఎస్ఈజెడ్లో 48.74 శాతం తమ కుటుంబ యాజమాన్యంలోని సంస్థల వాటాలు ఉన్నాయి., వాటి విలువ రూ. 3600 కోట్లు. అయితే వాటిని రూ. 500 కోట్ల కంటే తక్కువకు బెదిరింపులకు పాల్పడి లాగేసుకున్నారని శరత్ చంద్రరెడ్డి, విజయసాయి, విక్రాంతిరెడ్డిలపై ఆయన లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.

కాకినాడ పోర్టులో రూ.2500 కోట్ల విలువైన తన వాటాను రూ.494 కోట్లకు, సెజ్ ఉన్న రూ.1,109 కోట్ల విలువైన వాటాను కేవలం రూ.12 కోట్లకే లాక్కున్నారని వాపోయారు. షేర్ల బదిలీకి తాను అంగీకరించకపోతే.. క్రిమినల్ కేసులు, విజిలెన్స్ విచారణలు, తనతో పాటు తన కుటుంబ సభ్యుల అరెస్టులు ఎదుర్కోవాల్సి వస్తుందని బెదిరింపులకు పాల్పడ్డారని ఫిర్యాదులో వెంకటేశ్వరరావు ఆరోపించారు.

అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కోసం ఈ లావాదేవీలు జరుగుతున్నాయని.. షేర్లను విడిచిపెట్టమని విక్రాంత్ రెడ్డి తనతో చెప్పారని పేర్కొన్నారు. తన కంపెనీ ఆదాయంలో 22 శాతం ప్రభుత్వానికి చెల్లించేలా ఒప్పందం ఉందని.. అయితే 2019లో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఇబ్బందులు మొదలయ్యాయని చెప్పారు.

%ఒప్పందాలపై సంతకాలు చేసిన తర్వాత విక్రాంత్ రెడ్డి, శరత్ చంద్రారెడ్డి విజయవాడలో జగన్ను కలవాలని తనను కోరినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. "నేను విజయవాడ వెళ్లి విక్రాంత్ రెడ్డిని కలిశాను. ఆయన నన్ను జగన్ ఇంటికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో విక్రాంత్ రెడ్డి జరిగిన సంఘటనలను వివరించారు. నేను నా ఆవేదనను తెలియజేసేందుకు ప్రయత్నించగా.. జగన్ నన్ను ఏమీ మాట్లాడనివ్వలేదు. శ్రీకాంత్ రెడ్డి చెప్పినట్టుగా నడుచుకోవాలని నన్ను కోరారు" అని వెంకటేశ్వరరావు ఫిర్యాదులో పేర్కొన్నారు.అయితే ఈ ఆరోపణలను వైసీపీ ఖండించింది. ఈ చర్య వెనక రాజకీయ ప్రతీకారం ఉందని వైసీపీ సీనియర్ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలోని వాస్తవ సమస్యల నుంచి దృష్టి మరల్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మరో చౌకబారు ప్రయత్నమని విజయసాయిరెడ్డి ఆరోపించారు.

## ఎఫ్ఐఆర్ లో ఏ1గా ఉండాల్సింది విక్రాంత్ రెడ్డి కాదు... జగన్ రెడ్డి: ఆనం

**కాకినాడ పోర్టు వ్యవహారంలో ఆనం వెంకటరమణారెడ్డి ప్రెస్ మీట్**
**జగన్ జేబుదొంగ అని అప్పుడే చెప్పామని వెల్లడి**
**కేవీ రావును బెదిరించడం వెనుక జగన్ ఉన్నాడని ఆరోపణ**



కేవీ రావు గొంతు మీద కత్తి పెట్టి రూ. 2 వేల కోట్ల విలువైన కాకినాడ సెజ్ భూములను రూ.12 కోట్లకు, కాకినాడ సీ పోర్టులో రూ. 2,689 కోట్ల విలువైన షేర్లను రూ. 494 కోట్లకే కొట్టేసిన వైసీపీ దోపిడీ ముఠా... వారి వెనుక ఉన్న జగన్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేసి విచారించాలని... వాస్తవాలను బయటపెట్టాలని... ఏపీ ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

జగన్ రెడ్డి జేబుదొంగ అని అనాడే చెప్పాం. మా మాట నాడు ఎవరూ నమ్మలేదు. నేడు ఏకంగా సీఐడీ ఛార్జ్ షీట్ ఓపెన్ చేసింది. కాకినాడ సెజ్ విస్తీర్ణం 8,320 ఎకరాల్లో ఉంది. ఈ సెజ్ పై జగన్ రెడ్డి కళ్లు పడ్డాయి. వైవీ సుబ్బారెడ్డి కొడుకు విక్రాంత్ రెడ్డి, లిక్కర్ స్కాంలో జైల్లో ఉండి వచ్చిన శరత్ రెడ్డి, విజయసాయిరెడ్డిలతో కలిసి బెదిరింపులకు దిగారు. దీంతో కేవీ రావు ఫిర్యాదుపై వారి పేర్లను ఛార్జ్ షీట్ లో పెట్టారు. కత్తులు, గన్నులు పెట్టి నాడు షేర్లు, భూములు కొట్టేసేందుకు కేవీరావును బెదిరించారు.

కాకినాడ డీప్ సీ పోర్టును కైవసం చేసుకోవడానికి... శ్రీకాంత్ రెడ్డి, శరత్ రెడ్డిని జగన్ రెడ్డి రంగంలోను దింపి పీకేఎఫ్ శ్రీధరన్ సంతానం అనే ఆడిట్ సంస్థ, క్రోల్ ఇండియా అనే ఆడిట్ సంస్థలతో 28 రోజులు అక్రమ ఆడిట్ చేయించి.. ప్రభుత్వానికి రూ. 1000 కోట్లు కట్టాలని కేవీ రావును బెదిరించారు. ఒకే కంపెనీని ఇద్దరు కన్సెల్టెంట్లతో ఆడిట్ చేసి ఒత్తిడి తెచ్చారు.

చెన్నై నుంచి తీసుకురావాల్సిన అవసరం ఏంటి?

రూ. 1000 కోట్లు కట్టకుంటే కేసులు పెడతామని బెదిరించి సీ పోర్టులో వాటాల బదిలీకి డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోర్టును స్వాధీనం చేసుకుంటామని భయపెట్టారు. షిప్పింగ్ ఏజెంట్లను కూడా భయపెట్టారు. చివరకు కేవీ రావు గొంతు మీద కత్తి పెట్టి 41% శాతం వాటాను కొట్టేశారు. అసలు చెన్నై నుండి ఆడిటర్లు ఇక్కడకు వచ్చి ఆడిట్ చేయడం ఏంటి? ఏపీలో ఆడిటర్ లు లేరా? ప్రభుత్వం ఆడిట్ చేయవచ్చు కదా?

ఈ కేసులో ఎఫ్ఐఆర్ లో ఏ1 గా ఉండాల్సింది విక్రాంత్ రెడ్డి కాదు... జగన్ రెడ్డి. కర్త కర్మ క్రియ అన్ని కూడా జగన్ రెడ్డినే. డీజీపీ, సీఐడీ దీన్ని గుర్తించి జగన్ రెడ్డిని ఏ1 గా నమోదు చేయాలి... అని ఆనం వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు.

**డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ శిందే అజిత్ పవార్ ప్రమాణం**

ముంబై, డిసెంబరు 5: ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వివిధ రంగాల ప్రముఖులు, వేలాదిమంది జనం మధ్య మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడణవీస్ ప్రమాణం చేశారు. గురువారం ముంబైలోని ఆజాద్ మైదాన్‌లో ప్రమాణ స్వీకార కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఫడణవీసతో ప్రమాణం చేయించారు. అనంతరం, డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ శిందే (60), అజిత్‌పవార్ (65) ప్రమాణం చేశారు. శిందే ప్రమాణం చేయటానికి ముందు.. ప్రధాని మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా, శివసేన వ్యవస్థాపకుడు బాల్‌ఠాక్రేలకు కృతజ్ఞతలు తెలుపుతూ కొద్దిసేపు ఉపన్యసించారు. గవర్నర్ ప్రమాణం చేయించడానికి ఉద్యుక్తులవటంతో.. ప్రసంగాన్ని ఆపి ప్రమాణం చేశారు. సీఎం, డిప్యూటీ సీఎంల ప్రమాణంతో.. రెండు వారాలుగా మహారాష్ట్ర రాజకీయాల్లో నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. ఈ ముగ్గురు మినహా మిగిలిన మంత్రులు ఎవరూ ప్రమాణ స్వీకారం చేయలేదు. శాసనసభ శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందే మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని బీజేపీ నాయకుడు ఒకరు చెప్పారు. ఈ నెల 23న వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ–శివసేన–ఎన్సీపీ కూటమి భారీ విజయాన్ని సొంతం చేసుకున్నప్పటికీ.. సీఎం పదవి కోసం ఏక్‌నాథ్ శిందే పట్టుబట్టటంతో సందిగ్ధత నెలకొన్న విషయం తెలిసిందే. పలు పర్యాయాల సంప్రదింపులు, చర్చల అనంతరం శిందే.. బీజేపీకే సీఎం పదవి ఇవ్వటానికి అంగీకరించారు. 54 ఏళ్ల ఫడణవీస్ మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయటం ఇది మూడోసారి. 2014లో తొలి పర్యాయం ఐదేళ్లపాటు సీఎంగా పదవిలో కొనసాగిన ఆయన, 2019లో రెండోసారి సీఎంగా ప్రమాణం చేసినప్పటికీ.. ఉద్ధవ్ ఠాక్రే మద్దతు ఉపసంహరణతో ఐదు రోజుల్లోనే రాజీనామా చేశారు. శిందే మంత్రివర్గంలో ఉపముఖ్యమంత్రిగా పనిచేశారు. ఉపముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి సీఎం పదవి చేపట్టడం మహారాష్ట్రలో ఇదే ప్రథమం.

ఫడణవీస్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధాని మోదీతోపాటు కేంద్రమంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్, నితిన్‌గడ్కరీ, జేపీనడ్డా, శివరాజ్‌సింగ్ చౌహాన్, ఎన్‌డీఏ పాలిత రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు నాయుడు, యోగి ఆదిత్యనాథ్, నితీశ్ కుమార్, హిమంతబిశ్వ శర్మ, మోహన్ యాదవ్, ప్రమోద్ సావంత్, నాయబ్‌సింగ్ సైనీ, భూపేంద్ర పటేల్, పుష్కర్‌సింగ్ ధామి హాజరయ్యారు. వీరితోపాటు బాలీవుడ్ ప్రముఖులు షారూక్‌ఖాన్, సల్మాన్‌ఖాన్, రణ్‌బీర్‌కపూర్, మాధురీదీక్షిత్, సంజయ్‌దత్, పారిశ్రామికవేత్తలు ముఖేశ్ అంబానీ, నోయల్ టాటా, అనిల్ అంబానీ, కుమారమంగళం బిర్లా, దిలీప్ సాంఘ్వీ, క్రికెటర్ సచిన్ టెండూల్కర్ తదితరులు హాజరయ్యారు. ప్రముఖ ప్రతిపక్షనేతలెవరూ ఈ కార్యక్రమంలో పాల్గొనలేదు. ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే 'త్రిమూర్తులు' దక్షిణ ముంబయిలోని రాష్ట్ర సచివాలయమైన 'మంత్రాలయ'కు వెళ్లారు. ఈ సందర్భంగా ఫడణవీస్ విలేకరులతో మాట్లాడుతూ.. ప్రజ ల సంక్షేమం కోసం పారదర్శకతతో పనిచేస్తామని చెప్పారు. వేధింపు రాజకీయాలకు పాల్పడబోమని అన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యుల సంఖ్య తగ్గడంపై మాట్లాడుతూ రాష్ట్రంలోని రాజకీయ సంస్కృతిలో ప్రక్షాళన జరగాల్సిన అవసరం ఉందని చెప్పారు. పార్టీల మధ్య రాజకీయ సంభాషణలు జరుగుతుండాలని పేర్కొన్నారు. ప్రధాని మోదీ ఎక్స్ ద్వారా ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. "ఈ నూతన బృందం అనుభవం, ఉత్సాహాల మేలు కలయిక. ఈ బృందం సమష్టి కృషి కారణంగానే మహారాష్ట్రలో మహాయుతి చరిత్రాత్మక విజయం సాధించింది" అని వ్యాఖ్యానించారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తుందని, సుపరిపాలన సాగేలా భరోసా కలిగిస్తుందని పేర్కొన్నారు. ఇందుకు కేంద్రం తరఫున అన్ని విధాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఆ తరువాత ఏక్‌నాథ్ శిందే విడిగా విలేకరులతో మాట్లాడుతూ ఇంతవరకు తాను సాధారణ వ్యక్తి.. ('కామన్ మ్యాన్'–సీఎం)గా పని చేశానని, ఇకపైనా దాన్ని కొనసాగిస్తానని చెప్పారు.

## ఎఐ రంగంలో అధునాతన ఆవిష్కరణలు : గూగుల్ తో ఒప్పందం చేసుకున్న ప్రభుత్వం

అమరావతి : ఎఐ రంగంలో అధునాతన ఆవిష్కరణల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ సంస్థ మధ్య కీలక ఒప్పందం జరిగింది. రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్టిజి శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో గూగుల్ మ్యాప్స్ ఇండియా జనరల్ మేనేజర్ లలితా రమణి, ఎపి రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ కార్యదర్శి సురేష్ కుమార్ మధ్య అమరావతిలోని సచివాలయంలో నేడు అవగాహన ఒప్పందం కుదిరింది. ఒప్పందపత్రాలపై ఇరువర్గాల ప్రతినిధులు సంతకాలు చేశారు.

ఈ ఒప్పందం ప్రకారం అంతర్జాతీయంగా ఎఐ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ లోని పాఠశాలలు, కళాశాలల్లో గూగుల్ సంస్థ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తుంది. దీంతోపాటు స్టార్టప్ లు, సాంప్రదాయ పరిశ్రమలు, చిన్న వ్యాపార సంస్థలకు అవసరమైన ఎఐ ఆధారిత సేవల కోసం శిక్షణ కార్యక్రమాలను చేపడుతుంది. ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ సుస్థిరత వంటి కీలకమైన అంశాల్లో ఎఐ%ఉ%ఎంఎల్ సొల్యూషన్స్ ను ఏకీకృతం చేయడానికి గూగుల్ సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సహకరిస్తుంది.

ఎఐ ఆధారిత వ్యవస్థలో ఆర్థిక వృద్ధి చెందడానికి అవసరమైన శిక్షణ, వనరులను యువతకు అందించడం ద్వారా నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించడం, డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి గూగుల్ సంస్థ సహకారాన్ని అందిస్తుంది. దీంతోపాటు ఎఐ రంగంలో అధునాతన ఆవిష్కరణలు, స్టార్టప్ ఎకో సిస్టమ్ ఏర్పాటుకు గూగుల్ సంస్థ సహకారాన్ని అందిస్తుంది. ఎంఓయు సందర్భంగా అమరావతి సెక్రటేరియట్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఈడిబి సిఇఓ సాయికాంత్ వర్మ, ఆర్టీజిఎస్ సీఈఓ దినేష్ కుమార్, ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి కార్తికేయ మిశ్రా, ఎపి ప్రభుత్వ ఇన్వెస్టిమెంట్స్ విభాగం ఉన్నతాధికారి యువరాజ్ పాల్గొన్నారు.

## పీడీఎస్ బియ్యం అక్రమార్కులపై పీడీ యాక్ట్.. మంత్రి నాదెండ్ల

విశాఖపట్నం : పీడీఎస్ బియ్యం అక్రమార్కులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని సంబంధిత అధికారులకు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. ఉత్తరాంధ్ర జిల్లాల జాయింట్ కలెక్టర్లు, వ్యవసాయ, పౌర సరఫరాల శాఖల అధికారులతో మంత్రి ఈరోజు సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అధికారులకు మంత్రి నాదెండ్ల కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా రేషన్ బియ్యం విషయంలో అక్రమాలపై ఎట్టిపరిస్థితుల్లో వెనక్కి తగ్గొద్దని అధికారులను సూచించారు. అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై నేర తీవ్రతను బట్టి పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.

6(ఏ) కేసులు, సీజ్ చేసే విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని స్పష్టం చేశారు. అలాగే జిల్లాల్లో ధాన్యం సేకరణ, సమస్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇక ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి నగదు వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 1.61 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

## పిఎస్ఎల్వీ సి-59 రాకెట్ ప్రయోగం సక్సెస్ నింగిలో ప్రొబా 3 ఉపగ్రహం

శ్రీహరికోట : భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో నేడు ప్రయోగించిన పిఎస్ఎల్వీ సి–59 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది.. ముందుగా నిర్దేశించిన కక్ష్యలోకి ప్రొబా 3 ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టింది ఈరోజు సాయంత్రం 4.04 గంటలకు పిఎస్ఎల్వీ సి–59 రాకెట్‌ను ప్రయోగించారు. ఈ రాకెట్ ద్వారా యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ కి చెందిన ప్రోబా–3 ఉపగ్రహాన్నినింగిలోకి పంపారు.. సూర్యునిపై కిరణాలు అధ్యయనం చేసేందుకు యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ మన రాకెట్ ద్వారా కక్ష్య లోకి పంపింది. .. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రంలో ప్రయోగం సక్సెస్ కావడంతో శాస్త్రవేత్తలలో ఆనందం వెల్లివిరిసింది.. శాస్త్రవేత్తలు పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు.. అలాగే విజయవంతంగా ఉప గ్రహాన్ని నింగిలోకి ప్రవేశపెట్టడం పట్ల ఇస్రో చైర్మన్ డాక్టర్ సోమనాథ్ హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఇస్రో తదుపరి ప్రాజెక్టులపై మాట్లాడుతూ.. సూర్యునిపై ప్రత్యేక పరిశోధనలు చేపట్టడమే ఈ ఉపగ్రహ ప్రధాన ఉద్దేశమని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ఇక, చంద్రయాన్–4 రాకెట్ ప్రయోగం కోసం సన్నాహాలు జరుగుతున్నాయని.. గగన్‌యాన్ రాకెట్ ప్రయోగ ఏర్పాట్లు ఈ నెలలో ఇస్రో హెడ్‌క్వార్టర్స్‌లో మొదలవుతాయని ప్రకటించారు.

## కడపకు రానున్న డిప్యూటీ సీఎం పవన్..



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ నెల 7వ తేదీన కడప జిల్లాలో పర్యటించనున్నారు. కడప మున్సిపల్ హైస్కూల్ లో జరిగే మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ లో పవన్ కళ్యాణ్ పాల్గొననున్నారు. ఈ మేరకు అధికారులు ప్రకటన విడుదల చేశారు. పవన్ కళ్యాణ్ ఉపముఖ్యమంత్రి హెూదాలో తొలిసారి పర్యటనకు వస్తుండటంతో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. అభిమానుల తాకిడి లేకుండా పెద్దయెత్తున భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

## టిడిపి సభ్యత్వం

## మీ జీవితాలకు భరోసా శ్రీరామరక్ష.. ఖలీల్.




**నేటికీ వెలుగోడు లో 3100 సభ్యత్వాలు పూర్తి.**

వెలుగోడు డిసెంబర్ 5 రిపబ్లిక్ న్యూస్ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం మీ జీవితాలకు భరోసా ,శ్రీరామరక్ష ,గౌరవమని వెలుగోడు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఖలీల్ ఖాన్ అన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కోసం ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రుసుము చెల్లించి తన పేర్లను నమోదు చేసుకుంటున్నారుఅన్నారు . ఇందులో భాగంగా శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు 108 బూతులో గురువారం సభ్యత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఖలీల్ ఖాన్ మాట్లాడుతూ నేటికీ పట్టణంలో మూడు 3100సభ్యత్వాలు పూర్తి అన్నారు. పార్టీ ఆదేశించిన ప్రకారం 100% సభ్యత్వ నమోదును త్వరలో పూర్తి చేస్తామన్నారు . తెలుగుదేశం పార్టీ పాలనపై ప్రజల్లో పూర్తిస్థాయి నమ్మకం వచ్చినందులకే ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సభ్యత్వాలను నమోదు చేసుకుంటున్నారన్నారు . ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఎల్లాల నాగేంద్ర, ఆసిఫ్ భాష, ముర్తుజా, టి బుడ్డన్న, బూత్ కన్వీనర్ మధు, పెద్ద కుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ సిస్టం డిజిటల్ బారికేడ్స్ ను ప్రారంభం.



**కర్నూలు లో ట్రాఫిక్ నియంత్రణ కు ప్రత్యేక చర్యలు**

**కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్**

కర్నూలు, డిసెంబర్ 5, రిపబ్లిక్ న్యూస్ ::

కర్నూలు లో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్ తెలిపారు. ఈ సంధర్భంగా గురువారం కర్నూలు కొత్తపేట దగ్గర ఉన్న ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఆవరణంలో కర్నూలు పట్టణ వ్యాపార సంస్థల సహాకారంతో 5 సోలార్ సిస్టం డిజిటల్ బ్యారికేడ్లను, 10 ఐరన్ బ్యారి కేడ్లను , 50 నో పార్కింగ్ బోర్డులను, 2 ఆంప్లి ఫైర్ లను కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్ ప్రారంభించారు. ఈ సంధర్బంగా కర్నూలు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ

కర్నూలు పట్టణ వ్యాపార సంస్థల సహాకారంతో , పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్దీకరించేందుకు 5 సోలార్ సిస్టం డిజిటల్ బ్యారికేడ్లను ఏర్పాటు చేశామన్నారు.

మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదు, ట్రాఫిక్ రూల్స్ పాటించాలనే సూచనలను ఈ సోలార్ బ్యారికేడ్లు డిజిటల్ బోర్డుల ద్వారా తెలియజేస్తాయన్నారు. కర్నూలు ప్రజలను ట్రాఫిక్ నియమ నిబంధనల పట్ల చైతన్య పరచాలనే ఉద్దేశ్యంతోనే పలు రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. అధే విదంగా ట్రాఫిక్ నియంత్రణ సూచనలు తెలిపే మైక్ ఆనౌన్స్ మెంట్ సిస్టమ్స్ ను ఏర్పాటు చేశామన్నారు. రద్దీ ప్రాంతాలలో ట్రాఫిక్ ను క్రమబద్దీకరించేందుకు , ఓపెన్ డ్రింకింగ్ జరిగే ప్రాంతాలలో అసాంఘిక కార్యకలపాలను నివారించేందుకు డ్రోన్ కెమెరా లను కూడా వినియోగిస్తున్నామన్నారు. 5 సోలార్ సిస్టం డిజిటల్ బ్యారికేడ్లు, 10 ఐరన్ బారికేడ్లు, 50 నో పార్కింగ్ బారికేడ్లు , 2 ఆంప్లి ఫైర్స్ లకు సహాకారం అందించిన చందన బ్రదర్స్, రామ్ రాజ్, విజయ మిల్క్ డైరీ, డ్రస్ సర్కిల్, మహ సిమెంట్ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు ఇవి ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. రాబోయే రోజులలో ట్రాఫిక్ క్రమబద్దీకరణ కు ఒక ప్రణాళికతో మరిన్ని చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ఎక్కడైనా అనుమానాస్పద కార్య కలాపాలు, సమస్యలుంటే డయల్ 112 కు గాని, డయల్ 100 కు గాని పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డిఎస్పీ జె.బాబు ప్రసాద్, కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ , కర్నూలు పట్టణ సిఐలు ప్రసాద్, అబ్దుల్ గౌస్, ట్రాఫిక్ ఆర్ ఎస్సై హుస్సేన్ పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఓంకారం ప్రధాన అర్చకులు మృతి

**ఆయన మృతి పట్ల పలువురి సంతాపం**

**బండి ఆత్మకూరు, డిసెంబర్ 5, (రిపబ్లిక్ న్యూస్):-**



నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన ఓంకార క్షేత్రం ప్రధాన అర్చకులు సుధాకర్ శర్మ 60 గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు ఉన్నట్టుండి గురువారం ఉదయం షుగర్ లెవెల్ పడిపోవడంతో కుటుంబ సభ్యులు హుటా హుటిన ఆస్పత్రికి తీసుకువెళ్లారు. అయితే అప్పటికే గుండెపోటు వచ్చినట్లు గుర్తించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం కర్నూలు వెళ్లాల్సిందిగా సూచించారు. ఈ క్రమంలో ఆయన చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఆలయ కార్య నిర్వహణ అధికారి నాగప్రసాద్, ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ లు అన్నం విశ్వనాథరెడ్డి, పిట్టం ప్రతాపరెడ్డి, టిడిపి ముఖ్య నాయకులు ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. సుధాకర్ శర్మ ఓంకారం క్షేత్రంలో అర్చకులుగా చాలా ఏళ్లుగా పనిచేస్తున్నారు. ఆయన అకాల మరణం తీరనిలోటని వారు కొనియాడారు. మృతుడికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కాగా ఇద్దరు కుమారులు ఆయనతోపాటు ఓంకార క్షేత్రంలో అర్చకులుగా పనిచేస్తున్నారు.

## పండుగ వాతావరణంలో నిర్వహించే

# ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల భారీ సమావేశానికి ఆహ్వానం.

**ప్రజా ప్రతినిధులు, పూర్వపు విద్యార్థులు, పుర ప్రముఖులు, గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ఆహ్వానం.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి.**

**నంద్యాల ప్రతినిధి, డిసెంబర్ 05, రిపబ్లిక్ న్యూస్ ::**



జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పెద్ద ఎత్తున పండుగ వాతావరణంలో శనివారం నిర్వహించే ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల భారీ సమావేశానికి ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మెగా పేరెంట్ టీచర్ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, పూర్వపు విద్యార్థులు, పుర ప్రముఖులు, గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 995 ప్రాథమిక పాఠశాలలు, 110 ప్రాథమికోన్నత పాఠశాలలు, 294 ఉన్నత పాఠశాలలు వెరసి మొత్తము 1399 పాఠశాలల్లో పెద్ద ఎత్తున మెగా ఉపాధ్యాయుల తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పాఠశాల విద్యార్థులు తయారుచేసిన ఆహ్వాన పత్రికలతో అందరినీ ఆహ్వానించడం జరిగిందన్నారు. పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న 1.54 లక్షల మంది విద్యార్థులకు హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు ఇస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ప్రతి విద్యార్థి పాఠ్యాంశాల ప్రగతితో పాటు, విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యం, ఆటలు, క్రీడలు లాంటి విన్యాసాలలో ప్రావీణ్యత, తోటి విద్యార్థులతో ప్రవర్తన, భావవ్యక్తీకరణ, పరస్పర సహకారం, నాయకత్వ లక్షణాలు తదితర విషయాలన్నింటినీ క్షుణ్ణంగా అధ్యయనం చేసి సమావేశంలో చర్చించేలా నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులో దాగి వున్న ప్రతిభను గుర్తించి ఆ మేరకు శిక్షణ ఇచ్చేందుకు కూడా చర్యలు తీసుకుంటామన్నారు. అంతేకాకుండా ప్రతి విద్యార్థి యొక్క ఆరోగ్యానికి కూడా పరీక్షించి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సంబంధిత విషయాలను కూడా తెలియజేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 31 పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యపై స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించామన్నారు. మిగిలిన అన్ని పాఠశాలల్లో కూడా స్క్రీన్ టెస్ట్ లు నిర్వహించి విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని కలెక్టర్ వివరించారు. అదే రీతిలో పాఠశాలలకు కూడా గ్రేడింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పూర్వ విద్యార్థులను ప్రత్యేకంగా ఆహ్వానించి వారి సలహాలు, సహకారం తీసుకొని పాఠశాల అభివృద్ధికి మరింత కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో హాజరైన ఆహ్వానితులందరికీ శుభదిన్ భోజనం ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ 7వ తేదీన పండుగ వాతావరణంలో నిర్వహించుకొనే మెగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల భారీ సమావేశానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులకు మొట్టమొదటిసారిగా మధ్యాహ్న భోజన పథకం

**-దక్కుతుంది:-డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు(అంతర్జాతీయ సమాజ సేవకుడు, సింగపూర్).**

**పాములపాడు డిసెంబర్ 5 (రిపబ్లిక్ న్యూస్):-(**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే ఇంటర్మీడియట్ విద్యార్థులకు మొట్టమొదటిసారిగా మధ్యాహ్న భోజన పథకం అమలు చేసిన ఘనత సీఎం నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లకు దక్కుతుందని వేంపెంట గ్రామానికి చెందిన అంతర్జాతీయ సమాజ సేవకుడు %ఌ% తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు- డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు(సింగపూర్)అన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ సమాజ సేవకుడు సింగపూర్ డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడానికి, పేద విద్యార్థుల ఆకలి బాధలు తీర్చడానికి, వారి విద్యా ప్రమాణాలు పెంచడానికి ఈ మధ్యాహ్న భోజనం పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. చాలామంది పేద విద్యార్థులు ఆర్థిక స్తోమత లేక, పై చదువులకు వెళ్లడానికి ఎవరి ఆదరణ లేక, 10వ తరగతి వరకే చదువుకొని, డ్రాపౌర్స్ గా మారి, వివిధ కర్మాగారాలలో, వివిధ పనులలో పని చేస్తూ బాల కార్మికులుగా మారి తమ బాల్యాన్ని బుగ్గిపాలు చేసుకుంటున్నారని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి,ప్రతి మండలానికి ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉన్న కూడా పల్లెల నుండి వ్యయప్రయాసాలతో చాలామంది విద్యార్థులు కళాశాలలకు వచ్చి పస్తులతో ఉండి చదువుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొందరు పేద విద్యార్థులు వారంలో మూడు రోజులు పని చేసుకుని, ఆ వచ్చేనా కూలితో మూడు రోజులు కాలేజీకి వచ్చి చదువుకునే విద్యార్థులు ఉన్నారన్నారు. వీరందరికీ ఈ మధ్యాహ్న భోజన పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే అమ్మాయి(విద్యార్థిని)లకు మండలానికి ఒక హాస్టల్ నిర్మిస్తే బాగుంటుందని సీఎం నారా చంద్రబాబు నాయుడుకు, రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు లకు ఈ సందర్భంగా అంతర్జాతీయ సమాజ సేవకులు %ఌ% తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు సింగపూర్ తెలుగు సమాజం సంఘం తరపున నుండి కోరారు. ఈ కార్యక్రమంలో టేకూరి నాగేశ్వరరావు యువ సైన్యం నాగేశ్వర్ నాయక్, ఎన్. స్వాములు, తదితరులు పాల్గొన్నారు.






# సుహృద్భావ వాతావరణంలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాన్ని నిర్వహించాలి

**ఆయా మండలాల్లో ఎంపిడిఓలు, తహశీల్దార్లు, ఎంఈఓలు సమన్వయంతో పని చేయాలి.**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా.**

**కర్నూలు, డిసెంబరు 05, రిపబ్లిక్ న్యూస్ ::**



డిసెంబరు 7 వ తేదీన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాన్ని సుహృద్భావ వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు.

గురువారం కలెక్టరేట్ నుండి మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం నిర్వహణ ఏర్పాట్లపై మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓలు, తహశీల్దార్లు, ఎంఈఓలు, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబరు 7వ తేదీన జరిగే మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాల ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదని అధికారులను ఆదేశించారు.. ఆయా మండలాల్లో ఎంపిడిఓలు, తహశీల్దార్లు, ఎంఈఓలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎంపీ,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను, ఇతర ప్రజా ప్రతినిధులను ఆహ్వానించడం జరిగిందన్నారు. వీరంతా తమ ప్రాంతాల్లోని పాఠశాలల్లో జరిగే మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో పాల్గొంటారన్నారు..అందరూ ఒక పాఠశాలకు ఒకొక్కరు ఒక పాఠశాలలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారందరికీ పిల్లలకు మిడ్ డే మీల్స్ మెనూ ప్రకారం భోజనం పెడతామో అదే విధంగా భోజనం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎంపిడిఓలు, తహశీల్దార్లు, ఎంఈఓలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద పెద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకుండా డిఈఓ కార్యాలయం నుండి వచ్చిన బ్యాక్ డ్రాప్ ను అన్ని చోట్ల ఉండేలా ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని డాక్యుమెంటేషన్ చేయాలన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థులను కూడా ఈ కార్యక్రమంలో హాజరయ్యేలా ఆహ్వానం పంపాలన్నారు. విద్యార్థులకు సంబంధించిన హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్స్ అన్నింటినీ పంపిణీ చేయాలన్నారు. తల్లిదండ్రులతో సమావేశాలు సుహృద్భావ వాతావరణంలో జరగాలని, పిల్లలు పురోగతి గురించి తెలియచేసే సమయంలో తల్లిదండ్రులు బాధపడకుండా సున్నితంగా తెలియచేయాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. తల్లిదండ్రుల సలహాలు, సూచనలు కూడా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ పెరగాలని కలెక్టర్ సూచించారు. ఎంపిడిఓలు, తహశీల్దార్లు, ఎంఈఓలతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని సీటింగ్ అరేంజ్మెంట్స్, ఫుడ్ అరేంజ్మెంట్స్ ఇబ్బంది లేకుండా చూసుకోవాలని సబ్ కలెక్టర్, ఆర్డీవోలను ఆదేశించారు.కొంతమంది హెడ్మాస్టర్ లు, ఎం ఈ వో లతో కలెక్టర్ మాట్లాడి ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి, డిఈఓ శామ్యూల్ పాల్, డిఎస్ఓ రాజా రఘువీర్, డిపిఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నూతన అవకాశాలను వినియోగించుకోవాలి

**జాతీయ సేవా పథకం రైతు సదస్సు**

**మహానంది, డిసెంబర్ 5,(రిపబ్లిక్ న్యూస్)**



రైతులు నూతన టెక్నాలజీని వాడుతూ సాంప్రదాయ పద్ధతులు అవలంబించి అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు డాక్టర్ సుబ్బారామిరెడ్డి,డాక్టర్ త్రివిక్రమ్ రెడ్డి తెలిపారు.మహానంది మండలం అల్లినగరం గ్రామంలో మహానంది వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకంలో భాగంగా రైతు సదస్సు నిర్వహించి రైతులకు పలు సూచనలు చేశారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వ్యవసాయ స్టాల్స్ పరిశీలించి ,వారిని అభినందించారు.విద్యార్థులు అదునాతనమైన టెక్నాలజీని ఉపయోగించి,రైతులకు ఉపయోగపరమైన ఆవిష్కరణలు వైపు దృష్టి కేంద్రీకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీ దేవమ్మ,డాక్టర్ ఎల్ విజయభాస్కర్, డా.సుబ్బారెడ్డి ,డాక్టర్ గణేష్, డాక్టర్ చంద్రశేఖర్, శ్యాంప్రసాద్ గౌడ్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు వై.మాధవి ,శ్రీనివాస్ రెడ్డి ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్స్ ల వద్ద ప్రమాద సూచికల ఏర్పాటు






## వేగంగా ప్రయాణించి ప్రమాదాల బారిన పడవద్దు
## పాణ్యం ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్

నంద్యాల క్రైం, డిసెంబర్ 5, (రిపబ్లిక్ న్యూస్):

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకునే చర్యలలో భాగంగా జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు గురువారం నంద్యాల టు కర్నూలు మధ్యగల జాతీయ రహదారిలో పాణ్యం పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలను గుర్తించి ప్రమాదాల నివారణకు పాణ్యం ఇన్స్పెక్టర్ హైవే అథారిటీ వారి సహకారంతో ప్రమాద సూచికలను, కాషన్ బోర్డులను ఏర్పాటు చేయడంతో పాటు రాత్రిపూట కల్వర్టు కనిపించే విధంగా కల్వర్టుపై రేడియం స్టిక్కర్లను కూడా అతికించడం జరిగింది.

కాషన్, సైన్ బోర్డులనువలన కలిగే ప్రయోజనాలు

1. రహదారి భద్రత: ట్రాఫిక్ సైన్ బోర్డ్స్ రహదారి భద్రతను పెంచుతాయి. వాహనాలు ఎలా నడపాలి, ఎక్కడ ఆపాలి, ఎలా తిరగాలి అనే విషయాలపై స్పష్టమైన సమాచారాన్ని అందిస్తాయి. 2. ప్రమాదాల నివారణ: కాషన్ బోర్డ్స్ ప్రమాదాలను నివారించడంలో సహాయపడతాయి. వాహనాలు జాగ్రత్తగా నడపడానికి, ప్రమాదాలను నివారించడానికి సహాయపడతాయి మరియు ప్రజల అవగాహనను పెంచుతాయి. ఈ కార్యక్రమంలో పాణ్యం ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ తో పాటు ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ మధుసూదనరావుకు ప్రతిష్టాత్మక ఐఎంఏ జాతీయ జీవితకాల సాఫల్య పురస్కారం

నంద్యాల డిసెంబర్ 5 (రిపబ్లిక్ న్యూస్):

భారతీయ వైద్య సంఘం ప్రతిఏటా నిర్వహించే జాతీయ మహాసభల సందర్భంగా ఇచ్చే పురస్కారాలలో భాగంగా, దేశంలో ఒక వైద్యునికి అందించే ఐఎంఏ లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డు (జీవితకాల సాఫల్య పురస్కారం) ఈ సంవత్సరం నంద్యాలకు చెందిన ప్రముఖ చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ చిత్తలూరి మధుసూదనరావును అవార్డ్స్ కమిటీ ఎంపిక చేసిందని ఐఎంఏ జాతీయ అధ్యక్షులు డాక్టర్ అశోకన్, ప్రధాన కార్యదర్శి అనిల్ నాయక్ ఢిల్లీ కేంద్ర కార్యాలయం నుండి రాష్ట్ర ఐఎంఏ శాఖకు సందేశం పంపించారు.



డాక్టర్ చిత్తలూరి మధుసూదనరావు గత మూడు దశాబ్దాలకు పైగా నంద్యాల ప్రాంతంలో చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్స నిపుణులుగా చేస్తున్న విశిష్ట సేవలను గుర్తిస్తూ, ప్రతి ఏటా గత 17 సంవత్సరాలుగా దేశంలోని యువ ఈ ఎన్ టీ వైద్యులకు ప్రత్యక్ష శస్త్ర చికిత్సల కార్యశాల నిర్వహించి శిక్షణ ఇస్తున్నారని అవార్డ్స్ కమిటీ ఎంపిక ప్రకటనలో తెలిపారు. అంతేకాకుండా ప్రతి ఏటా గత 30 సంవత్సరాలుగా ఉచిత చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్సలను నిర్వహిస్తున్నారని,అదే విధంగా సామాజిక, కళా సేవలు విస్తృతంగా చేస్తున్నారని ప్రశంసించారు. ఈ అవార్డు ను డిసెంబర్ 27,28 వ తేదిలలో హైదరాబాద్ లో నిర్వహించ నున్న 99 జాతీయ మహా సభలలో అందచేసి సత్కరిస్తారు.

ఐఎంఏ ప్రతిఏటా జాతీయ మహాసభల సందర్భంగా నలుగురిని దేశవ్యాప్తంగా ఉన్న ఐఎంఏ వైద్యుల నుండి విశిష్ట పురస్కారాల కోసం ఎంపిక చేస్తారు. వాటిలో రెండు ప్రతిష్టాత్మక పురస్కారాలు లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు డాక్టర్ మధుసూదనరావుకు, గతవారం ప్రకటించిన సామాజిక సేవలకు అందించే డాక్టర్ జ్యోతి ప్రసాద్ గంగూలి స్మారక పురస్కారం డాక్టర్ రవి కృష్ణ ఎంపిక కావడం, ఇద్దరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నంద్యాలకు చెందిన వైద్యులు కావడం విశేషమని ఐఎంఏ రాష్ట్ర శాఖ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నందకిషోర్, డాక్టర్ సుభాష్ చంద్రబోస్, ఐఎంఏ నంద్యాల వైద్యులు హర్షం వ్యక్తం చేశారు.

# మద్దతు ధర కోసం రోడ్డెక్కిన రైతన్న

## సంత జుటూరులో రైతు సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో
## రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన అన్నదాతలు

బండి ఆత్మకూరు, డిసెంబర్ 5, (రిపబ్లిక్ న్యూస్):-



ధాన్యానికి మద్దతు ధర కల్పించాలని అన్నదాతలు రోడ్డేక్కారు. గురువారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు సంత జూటూరు బస్టాండ్ ఆవరణలో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. గ్రామాల్లో ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి క్వింటాకు రూ 3 వేలకు కొనుగోలు చేయాలని రైతులతో కలిసి రైతు సంఘం నాయకులు వెంకటకృష్ణారెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులు డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్ సిఐటియు జిల్లా నాయకుడు రత్నం వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి డేవిడ్ సిఐటియు మండల కార్యదర్శి రాజులు మాట్లాడుతూ రేయనక పగలనక రెక్కలు ముక్కలు చేసుకొని వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పండించిన పంటకు గిట్టుబాటు ధర అందక రైతులు, కౌలు రైతులు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి తోడు తుఫాను ప్రభావంతో రైతన్న దిగాలుగా మానసిక క్షోభ అనుభవిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రభుత్వాలు రైతులకు అవి చేస్తున్నాం ఇవి చేస్తున్నామని హామీలతో గద్దెనెక్కి ఆ తర్వాత రైతన్నను పట్టించుకోకపోవడం ఆనవాయితీగా మారిందన్నారు. ప్రస్తుతం అన్నదాతలు చేస్తున్న ఆర్తనాదాలు కూటమి ప్రభుత్వానికి వినపడటం లేదని వారు ప్రశ్నించారు. ధాన్యం అమ్ముకునేందుకు రైతన్నలు నాన్న అవస్థలు పడాల్సి వస్తుందని ఈ క్రమంలో దళారులు సన్నరకం దాన్యాన్ని రూ 1300 నుంచి రూ 1400 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. దీంతో రైతన్నకు ఎకరాకు రూ పదివేలకు పైగా నష్టం వాటిల్లుతుందని అన్నదాతలు తెలిపారు. వీటిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. కాగా రాస్తారోకో సుమారు గంటకు పైగా కొనసాగించడంతో ఎస్సై జగన్మోహన్ జిల్లా జాయింట్ కలెక్టర్ తో రైతు సంఘాల నాయకులతో చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో రైతులు సుధాకర్, లింగమయ్య, పాపిరెడ్డి, జయరాం రెడ్డి, అనంతయ్య, ఆవుల నాగిరెడ్డి, ఆవుల కృష్ణారెడ్డి, భువనేశ్వర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, సుంకన్న, మురళిలతో పాటు వివిధ గ్రామాలకు చెందిన రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ప్రభుత్వమే రక్షణ కల్పించాలి

## - ప్రవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు - బిజ్జం. సుబ్బారెడ్డి

బండి ఆత్మకూరు, డిసెంబర్ 5, (రిపబ్లిక్ న్యూస్ ):-

రాయచోటిలోనీ ఓ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడి పట్ల విద్యార్థులు వ్యవహరించిన తీరు దారుణమని.. ఈ విచారకర సంఘటనను ఖండిస్తున్నామని నంద్యాల జిల్లా ప్రవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి అన్నారు. గురువారం అపుస్మ (ఎపిపియుయస్ యంఎ) నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియాసమావేశంలో ఆయన మాట్లాడారు. అనునిత్యం విద్యార్థులను ఉన్నత లక్ష్యాల వైపు తీసుకెళ్లాలని తపించే ఉపాధ్యాయులకు జరుగుతున్న పరిణామాలకు దిక్కెవరనీ ఆవేదన వ్యక్తం చేశారు. పరబ్రహ్మ స్వరూపమైన గురువుకు విద్యార్థులను సరైన మార్గంలో ఉంచాలని దండిస్తే రాక్షసుడుగాను, దండగమారోడుగా చిత్రీకరిస్తారని ధ్వజమెత్తారు. విద్యార్థులను శిక్షించే క్రమంలో ఏదైనా సమస్య ఉత్పన్నమైతే రకరకాల సంఘాల నుంచి వచ్చే



విమర్శలు,దాడులు, ప్రభుత్వ అధికారుల ఒత్తిళ్లతో ఈ వృత్తిలో బిక్కు బిక్కుమంటూ కొనసాగాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఒకవైపు కుటుంబ సమస్యలు, ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఒత్తిళు ్ళ,ఉన్నప్పటికీ గౌరవ మర్యాదల కోసం ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్నారన్నారు. విద్యార్థి ఎదుగుదలే తన ప్రపంచంగా భావిస్తున్న ఉపాధ్యాయులకు రక్షణ కరువైందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వమే వారికి రక్షణగా నిలవాలన్నారు. విదేశాలలో ఉపాధ్యాయులకు దక్కుతున్న గౌరవమర్యాదలు అమోఘమన్నారు. మన దేశంలో గురువులకు ప్రభుత్వం రక్షణ కల్పించలేని దుస్థితి లో ఉందన్నారు.. విద్యావ్యవస్థ, ఉపాధ్యాయుల విధి విధానాలపై విద్యార్థి సంఘాలు చేస్తున్న దుష్ప్రచా రాలు వ్యతిరేఖతలే ఈ పరిస్థితులకు కారణాలనీ మండిపడ్డారు. చదువు విలువలు,గురువుల విలువలు తెలియని కొందరు ప్రతిభ లేకుండా దుర్వ్యాసనాలతో జీవనం సాగిస్తూ నకిలీ విద్యార్థి సంఘాలనాయకులు చలామణి అవుతున్నారన్నారు. అలాంటి వారు గురువుల పట్ల సామాజికంగా ప్రతికూలతలు వ్యక్తం చేసి విద్యార్థుల్లో నెగెటివ్ భావాలు ప్రేరేపించి నిర్లక్షపు భావాలు రావడానికి ఇందుకు ప్రధాన కారకులని ఆయన అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉపాధ్యాయులకు, విద్యాసంస్థలకు చట్టబద్ధత రూపంలో రక్షణ చర్యలు చేపట్టాలని బిజ్జం అభ్యర్థించారు. అలాగే ఉపాధ్యాయుడి మరణం పై ఆవేదన వ్యక్తం చేస్తూ జిల్లాలో ఉన్న అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మేధావి సంఘాల నాయకుల సంఘీభావంతో మద్దతుతో నిరసనలు చేపట్టాలని కోరుతున్నాం. ఈ సమావేశంలో జిల్లా సెక్రటరీ భాస్కర్ ,ట్రెజరర్ హుస్సేన్ భాషా పాల్గొన్నారు

# విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా క్షుణ్ణంగా వాహనాల తనిఖీలు



## గడచిన రెండు రోజులలో రోడ్డు భద్రతా నిబంధన ఉల్లంఘనలపై 910 కేసులు 5,08,395/- జరిమాన
## ఓపెన్ డ్రింకింగ్ పై 116 కేసులు, డ్రంకన్ డ్రైవ్ కింద 37 కేసుల నమోదు
## 36 వాహనాలు స్వాధీనం
## నాటు సారాయి,అక్రమ మద్యం పై కేసు నమోదు 50 లీటర్ల సారాయి,17 (180) ఎంఎల్ బాటిల్లు స్వాధీనం

నంద్యాల క్రైం, డిసెంబర్ 5, (రిపబ్లిక్ న్యూస్):

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ నేరానివారనే లక్ష్యంగా విజిబుల్ పోలిసింగ్,ఎన్ఫోస్మెంట్ పనులు జరగాలని ఆదేశాల మేరకు నంద్యాల జిల్లాలో అన్నీ పోలీసు స్టేషన్ పరిదులలో ప్రతి రోజు పోలీసు అదికారులు సదరు కార్యక్రమాలను నిర్వహించడం జరిగుతుంది ఈ కార్యక్రమంలో భాగంగా గత రెండు రోజులలో మట్కా,జూదము,అక్రమ మధ్యం, డ్రంకన్ %డ% డ్రైవ్,రోడ్డు ప్రమాదాల నివారణకు మోటార్ విహికల్ ఆక్ట్ ను కట్టుదిట్టంగా అమలు చెయ్యడంతో పాటు విశ్రుత తనిఖీలు నిర్వహించడం జరిగింది చేశారు. ఇందులో భాగంగా జిల్లాలో పోలీసు అదికారులు వారి సిబ్బంది సహాయంతో డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు చేపట్టగా మొత్తం 37 కేసులు నమోదు చేసి 36 వాహనాలు సీజ్ చెయ్యడం జరిగింది. ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా 116 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేయడం జరిగింది.జిల్లాలో మోటార్ వెహికల్ చట్టం అమలుచేస్తు 910 కేసులు నమోదు చేసి 5,08,395/- రూపాయలను జరిమాన విదించడం జరిగింది. డోన్ సబ్ డివిజన్ పరిదిలో పేకాట ఆడుచున్న వారిపై దాడి చేసి కేసులు నమోదు చెయ్యడంతో పాటు 05 మందిని అరెస్ట్ చేసి 5720/- రూపాయలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. జిల్లాలో ఎన్ఫోర్స్మెంట్ పనులలో భాగంగా జిల్లా పోలీసు అధికారులు నాటు సారా స్థావరాలపై, అక్రమ మధ్యం విక్రయదారులపై దాడి చేసి కేసులు నమోదు చెయ్యడంతోపాటు 50 లీటర్ల నాటు సారాయి,17 (180 ఎం ఎల్) అక్రమ మధ్యం బాటిళ్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.




# బండి ఆత్మకూరు తహసిల్దారుగా పద్మావతి బాధ్యతలు



బండి ఆత్మకూరు, డిసెంబర్ 5, (రిపబ్లిక్ న్యూస్):-

బండి ఆత్మకూర్ మండలం నూతన తాసిల్దార్ గా పద్మావతి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న తహసిల్దార్ ధోని ఆల్ఫ్రెడ్ నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయానికి డిప్యుటేషన్ పై వెళ్లడం జరిగింది. ఈ క్రమంలో అన్నమయ్య జిల్లాలో పనిచేస్తున్న తహసిల్దార్ పద్మావతి గురువారం ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు. దీంతో డిప్యూటీ తహసిల్దార్ గురునాథ్, ఇతర రెవెన్యూ సిబ్బందితోపాటు వీఆర్వోలు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విఆర్వోలు రైతులకు అందుబాటులో ఉండి భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. నేటి నుంచి జరిగే రెవెన్యూ సదస్సులో ఆమె పాల్గొనడం ఉన్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

# ఈనెల 6 తేదీ నుండి 28 వరకు రెవెన్యూ సదస్సులు



,మహానంది,డిసెంబర్ 5,(రిపబ్లిక్ న్యూస్)

ఈనెల 6వ తేదీ నుండి 28వ తేదీ వరకు మహానంది మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ రమాదేవి పేర్కొన్నారు. రీ సర్వే జరిగిన గ్రామాల్లో వ్యవసాయ భూములకు సంబంధించి కొన్ని తప్పు ఒప్పులు జరిగాయని వాటిని సవరించడానికి మాత్రమే గత అక్టోబర్ నెలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. కానీ ఈ నెల 6వ తేదీ నుండి జరిగే రెవిన్యూ సదస్సులో వ్యవసాయ భూములకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకోవడానికి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.. ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ తెలిపారు. ఇక్కడ పరిష్కారం కాని వాటిని ఉన్నత అధికారులకు తెలియజేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈనెల ఆరవ తేదీన బుక్కాపురం 10 అల్లినగరం 12 తమ్మడపల్లె 13 గాజులపల్లి 17 బసాపురం 18 అభీపురం 20 గాజుల పల్లె ఆర్ఎస్ 19 గోపవరం 21 మసీదుపురం 24 బసాపురం 26 నందిపల్లి 27 సీతారామపురం 28 తిమ్మాపురం గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహించనున్నట్టు తాహసిల్దార్ రమాదేవి పేర్కొన్నారు. రైతులందరూ ఈ సదస్సులను వినియోగించుకొని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు